# తను - by సునీల్ దొడ్డపనేని

Back Home
ఈ పేజీని పంపండి

తనని చూడననే అనుకున్నా
చూచిన వారిలో తను లేదనుకున్నా
అది తప్పేమో అని ఇప్పుడనిపిస్తోంది
కళ్ళ ముందున్నా మనస్సు కళ్ళు మూసుకుంది

ఆలస్యం జరిగిందేమో ఎలా తెలుసుకోవడం
తన కోసం నిరీక్షించడం తప్ప ఏమిటి చేయడం

మనసు మాట వినననంటోంది
తన ఊసు లేకపోతే బ్రతుకు లేదంటోంది
కంటి పాపలో తన రూపం కలలోనైన విడనంటోంది
నా ఊహలో నుంచి బయటకొచ్చిన తనకిది చెప్పమంటోంది

ఆలస్యం జరిగిందేమో ఎలా తెలుసుకోవడం
తన కోసం నిరీక్షించడం తప్ప ఏమిటి చేయడం

ప్రతీ రేయి ఆ జవరాలై కవ్విస్తోంది
ప్రతి పూవు ఆమె మోములా అగుపిస్తోంది
ఆమె పరిచయం సుధామధురం తన చిరునవ్వు మిధునం
రత్నం ఆమె ప్రతిరూపం తను ఒక కమ్మని కావ్యం

తను నాలో ఉన్నా అసలెలా కలుసుకోవడం
తన కోసం నిరీక్షించడం తప్ప ఏమిటి చేయడం

పున్నమి వెన్నెల అందం నా చెలియకు మాత్రం సొంతం
మెరుపు విరుపులో ఆత్రం తనకు సాటి రాదు ఏమాత్రం
మతిని పోగొట్టు గంధం తన తోటి గాలికే సాధ్యం
కనులు మూసినా ఏం లాభం కవ్వించక మానదుగా ఆ రూపం

తను నాలో ఉన్నా అసలెలా ఇది చెప్పడం
తన కోసం నిరీక్షించడం తప్ప ఏమిటి చేయడం

---

మీ సూచనలు, అభిప్రాయాలు రచయిత సునీల్ దొడ్డపనేని కి తెలియచేయండి.
మీ అభిప్రాయాలు రచ్చబండ లో తెలియచేయండి